# నేటి నుంచే జంగల్ సఫారీ

- ఎఫ్ఆర్వో హఫీసొద్దీన్
- కవ్వాల్ టైగర్ రిజర్వ్డ్ అడవుల్లోకి పర్యాటకులకు అనుమతి

జన్నారం,అక్టోబర్ 15 : కవ్వాల్ టైగర్ రిజర్వ్డ్ అడవుల్లో సోమవారం నుంచి జంగల్ సఫారీ ప్రారంభం కానున్నట్లు ఎఫ్ఆర్వో హఫీసొద్దీన్ తెలిపారు. వర్షాకాలంలో గత మూడు నెలలుగా వన్య పాణుల సంతతి పెరిగేందుకు అనువైన కాలం కావడంతో పాటు అడవుల్లోని రోడ్లు వర్షాలకు తెగిపోయి అందులోకి వెళ్లే వాహనాలు అక్కడే మట్టిలో ఇరుక్కుపోయి ఇబ్బందులు కలుగుతాయిని అడవుల్లోకి అనుమతిని నిలిపివేశారు. ప్రస్తుతం వర్షాలు కురవకపోవడంతో అడవుల్లోని రోడ్లను బాగుచేశారు. పర్యాటకులు కవ్వాల్ అడవుల్లో పర్యటించి అందమైన ప్రదేశాలైన గోండుగూడ, బైసన్‌కుంట, గనిసెట్టి కుంట ప్రాంతాల్లో పర్యటించేందుకు అనుమతులు ఇచ్చినట్లు తెలిపారు. అలాగే సఫారీలో ప్రయాణించేందుకు సోమవారం నుంచి గురువారం వరకు రూ 2500, ఆరుగురికి, అదనంగా ఎవరైన ఎక్కితే మరో రూ 400 అలాగే శుక్రవారం నుంచి ఆదివారం వరకు సఫారీకి రూ 3 వేలు, అదనంగా ఎక్కే ఒక్కొక్కరికి రూ 400 చెల్లించాలని ఆయన తెలిపారు.



కవ్వాల్ టైగర్ రిజర్వ్డ్ అడవుల్లోకి తీసుకెళ్లేందుకు సిద్ధంగా ఉన్న జంగల్ సఫారీలు

## జర్నలిస్టులు అంటే గౌరవం

- విప్ బాల్క సుమన్



మంచిర్యాల, అక్టోబర్ 15 (నమస్తే తెలంగాణ ప్రతినిధి) : ప్రజా సమస్యలపై పోరాటంలో జర్నలిస్టుల పాత్ర వెలకట్టలేనిదని ప్రభుత్వ విప్ బాల్క సుమన్ పేర్కొన్నారు. నిబద్ధత గల జర్నలిస్టు మిత్రులపై, వృత్తిపై నాకు అపారమైన గౌరవం ఉందని, వారి సమస్యలు, సంక్షేమం పై చిత్తశుద్ధితో ఉన్నామని పేర్కొన్నారు. అనేక సందర్భాల్లో జర్నలిస్టు సోదరులకు అండగా నిలిచామని గుర్తుచేశారు. మందమర్రి పట్టణంలో శుక్రవారం మాట్లాడిన తాను మాటలు యాధృచ్చికంగా వచ్చినవి తప్పితే ఎవరినీ కించపర్చాలని కాదని పేర్కొన్నారు. దయచేసి పాత్రికేయ మిత్రులందరూ అర్థం చేసుకుంటారని ఆకాంక్షిస్తున్నట్లు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# ఎన్నికల నియమావళి పకడ్బందీగా అమలు

- నగదు, మద్యం, ఉచిత పంపిణీలపై ప్రత్యేక నిఘా
- కుమ్రం భీం ఆసిఫాబాద్ ఎస్పీ సురేశ్‌కుమార్
- చెక్‌పోస్టుల వద్ద వాహనాల తనిఖీ



మందమర్రి : వివరాలు నమోదు చేస్తున్న మందమర్రి సీఐ మహేందర్ రెడ్డి

కాగజ్‌నగర్, అక్టోబర్ 15 : జిల్లాలో ఎన్నికల నియమావళిని పకడ్బందీగా అమలు చేస్తున్నామని కుమ్రం భీం ఆసిఫాబాద్ ఎస్పీ సురేశ్ కుమార్ అన్నారు. అంతర్ జిల్లాల చెక్ పోస్టులు, వాహనాలను ఆదివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగదు, మద్యం, ఉచిత పంపిణీలపై ప్రత్యేక నిఘా పెట్టామన్నారు. ప్రజలు రూ. 50 వేల కంటే ఎక్కువ మొత్తం, పెద్దమొత్తంలో బంగారం, ఇతర వస్తువులు తీసుకెళ్తే ఆధారాలు చూపాలని లేకుంటే సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఇప్పటి వరకు రూ. 6,7770 విలువన 214 లీటర్ల మద్యాన్ని స్వాధీన చేసుకున్నామని, రూ.14,20900 నగదు, 182 మొబైల్ ఫోన్లను సీజ్ చేశామని పేర్కొన్నారు. అలాగే రౌడీ షీట్, సస్పెక్ట్ షీట్ 203 మందిని బైండోవర్ చేసినట్లు పేర్కొన్నారు. జిల్లాలో నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించడమే పోలీసు శాఖ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

### ఇందాని చెక్‌పోస్టు వద్ద రూ 5.85 లక్షలు స్వాధీనం

వాంకిడి, అక్టోబర్ 15 : మండలంలోని ఇందాని ఎక్స్ రోడ్డు వద్ద ఆదివారం సాయంత్రం పోలీసులు వాహనాల తనిఖీలు చేపట్టారు. రాజస్థాన్ నుంచి తమిళనాడుకు వెళ్తున్న సుత్తి కుమార్ రాఘవన్ కారును ఆపి తనిఖీ చేయగా రూ 5 లక్షలు లభ్యమయ్యాయి. కాగా మరో కారులో రూ.85 వేలు స్వాధీనం చేసుకున్నారు. వారిద్దరూ నగదుకు సంబంధించిన ఆధారాలు చూపకపోవడంతో సీజ్ చేసినట్లు ఆసిఫాబాద్ డీఎస్పీ వెంకటరమణ తెలిపారు.

### గోయేగాం చెక్‌పోస్టు వద్ద రూ.1.50 లక్షలు

మహారాష్ట్ర సరిహద్దు మండలంలోని గోయేగాం గ్రామంలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు వద్ద సిర్పూర్ (యూ) ఎస్ఐ రాజు రూ. లక్ష. 50 వేలను ఆదివారం స్వాధీనం చేసుకున్నారు. మహారాష్ట్రకు చెందిన సునీల్ తన కుటుంబసభ్యులతో కలిసి కారులో వేములవాడకు పెళ్లి షాపింగ్‌కు వెళ్తున్నారు. చెక్‌పోస్టు వద్ద ఆపి తనిఖీ చేయగా రూ.1లక్ష 50వేల నగదు లభించింది. సరైనా పత్రాలు చూపించకపోవడంతో డబ్బులు సీజ్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

### ఇందారం చెక్‌పోస్టు వద్ద రూ. లక్ష..

జైపూర్, అక్టోబర్ 15 : జైపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఇందారం చెక్‌పోస్ట్ వద్ద గోదావరిఖని నుంచి బాసరకు వెళ్తున్న శనిగారపు అశోక్ నుంచి రూ.లక్ష నగదును ఆదివారం పట్టుకున్నట్లు ఎస్ఐ ఉపేందర్ తెలిపారు. డబ్బులకు ఎలాంటి ఆధారాలు చూపించకపోవడంతో నగదును ఎన్నికల సిబ్బందికి అప్పగించినట్లు వివరించారు. ఎస్ఐ నాగరాజు, హెడ్ కానిస్టేబుల్ మల్లయ్య పాల్గొన్నారు.

### టోల్‌ప్లాజా వద్ద రూ. 4 లక్షలు..

మందమర్రి, అక్టోబర్ 15: మందమర్రి సీఐ గట్ల మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎస్ఐ చంద్ర కుమార్, రెండో ఎస్ఐ హరిశేఖర్, సిబ్బందితో కలిసి ఆదివారం రాత్రి స్థానిక టోల్‌ప్లాజా వద్ద వాహనాల తనిఖీ చేపట్టారు. మంచిర్యాల నుంచి కాగజ్‌నగర్ వైపు వెళ్తున్న కాగజ్‌నగర్‌కు చెందిన సంజయ్ బరయ్ కారులో ఎలాంటి పత్రాలు లేకుండా తీసుకెళ్తున్న రూ. 4 లక్షలు స్వాధీనం చేసుకున్నామని సీఐ మహేందర్ రెడ్డి తెలిపారు. తదుపరి చర్యల కోసం ఫ్లయింగ్ స్క్వాడ్ ఇన్‌చార్జ్ భరత్‌కు అప్పగించినట్లు ఆయన తెలిపారు.



జైపూర్ : చెక్‌పోస్ట్ వద్ద పట్టుకున్న నగదుతో అధికారులు

# మరోసారి బీఆర్ఎస్‌కు అధికారం ఖాయం

- ఉత్తములకు ఓటు వేసి గెలిపించుకోవాలి
- ఉమ్మడి రాష్ట్ర ఆర్టీసీ మాజీ చైర్మన్ గోనె ప్రకాష్ రావు



మాట్లాడుతున్న ఉమ్మడి రాష్ట్ర ఆర్టీసీ మాజీ చైర్మన్ గోనె ప్రకాశ్ రావు

మంచిర్యాల అర్బన్, అక్టోబర్ 15 : తెలంగాణ రాష్ట్రంలో మూడోసారి కూడా బీఆర్ఎస్‌కు అధికారం ఖాయమని ఉమ్మడి రాష్ట్ర ఆర్టీసీ మాజీ చైర్మన్ గోనె ప్రకాశ్ రావు అన్నారు. ఆది వారం ఎం కన్వెన్షన్ హాలులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్ని పార్టీలు ఒక్కటైనా ముఖ్యమంత్రి పీఠం కేసీఆర్‌దేనన్నారు. జిల్లాలోని మూడు నియోజక వర్గాలలో మంచి వారిని, ఉత్తములకు ఓటు వేసి గెలిపించుకోవాలని కోరారు. బీసీలు బరిలో ఉంటే నా సపోర్టు బీసీలకే ఉంటుందన్నారు. బెల్లంపల్లి నియోజక వర్గంలో ప్రధానంగా దుర్గం చిన్నయ్య, గడ్డం వినోద్‌ల మధ్య పోటీ ఉంటుందని, గడ్డం వినోద్ అధికారంలో ఉన్నప్పుడు వందల కోట్లు సంపాదించుకున్నాడే తప్పా చెన్నూర్ నియోజక వర్గాన్ని అభివృద్ధి చేసింది ఏమీ లేదన్నారు. బెల్లంపల్లి నియోజక వర్గంలో గత ఎన్నికల సమయంలో వచ్చాడే తప్ప తర్వాత ఆయన నియోజక వర్గంలో తిరిగిందేమీ లేదన్నారు. అవినీతి, అక్రమాలకు పాల్పడని దుర్గం చిన్నయ్యను ప్రజలు గెలిపించుకోవాలన్నారు. మంచిర్యాల నియోజక వర్గంలో రౌడీలు, గుండాలు, పదుల సంఖ్యలో కేసులు ఉన్న వ్యక్తికి కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇచ్చిందని, అలాంటి వారిని అసెంబ్లీలో కూర్చోబెడితే మన పరిస్థితి ఎలా ఉంటుందో నియోజక వర్గ ప్రజలు ఆలోచించాలన్నారు. మంచి వ్యక్తిని అసెంబ్లీకి పంపించాలని కోరారు. చెన్నూర్ నియోజక వర్గంలో గతంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి ఏమీ లేదని, ప్రస్తుతం జరిగిన అభివృద్ధి దృష్ట్యా ప్రజలు బీఆర్ఎస్ వైపే మొగ్గు చూపుతారని వివరించారు. ప్రజలు అన్ని విధాలుగా ఆలోచించే మంచి వ్యక్తులను, అభివృద్ధి చేసే వ్యక్తులను అసెంబ్లీకి పంపించాలని కోరారు.

## రైలు కింద పడి యువకుడి మృతి

బెల్లంపల్లి రూరల్, అక్టోబర్ 15: పట్టణంలోని బెల్లంపల్లిబస్తీకి చెందిన తేజ (20) యువకుడు ఆదివారం తెల్లవారుజామున రైల్వేస్టేషన్ సమీపంలో రైలు కిందపడి అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకుని కుటుంబసభ్యులు,స్నేహితులు కన్నీరుమున్నీరయ్యారు. బెల్లంపల్లి రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## కోడి పందేల స్థావరాలపై దాడులు

జైపూ ర్, అక్టోబర్ 15 : ఇందారం మామిడి తోటల్లో కోడి పందేల స్థావరాలపై ఆదివారం దాడులు చేసి ముగ్గురిని అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ ఉపేందర్ తెలిపారు. నిర్వాహకులు శ్రీహరి, కామెర అజయ్, అబ్బర్ల భానేశ్ అదుపులోకి తీసుకోగా, గరిగె శ్రీకాంత్, బోగె కుమార్, వెన్నం రవి, మీను గు అజయ్, కండె తిరుపతి, మీనుగు వినోద్, గడ్డం జగన్ గౌడ్, సురేశ్ పరారయ్యారని పేర్కొన్నారు. 3 బైక్‌లతో పాటు 1500, కోడి పుంజు, కోడి కత్తిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★ రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబీ కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-320501-All

★ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం, జీతం–16k to 18k ఏజెంట్ కమిషన్ 6k, Ph: 9640468899, 9640258899.
NT-310252-All

★ Wanted Security Guards & Marketing Officers M/F at Sangareddy Sal: 25,000/-, Q: Degree, Age: 20 to 30 Yrs, Speak English & Hindi, Ph: 9490463421, 7972992966, 7093456901
NT-317971-All

CHANGE OF NAME

★ I, MOHAMMAD SATTAR KHAN (old name), R/o. 63-216, 1'st zone, Mandamarri, 504231 TS. changed my name as MOHAMMAD SATHAR KHAN (new) S/o. GORE KHAN.
NT-320757

★ I, GOUTHAM KUMAR BADRA (old) R/o. 8-114/1, Teegalpahad, Naspur 504302 changed my name as GOUTHAM BHADRA (new) S/o. GURUPADH BHADRA.
NT-320757

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677